మండలం చిన్న బరివల్ల గ్రామంలో స్వాగతం పలక సంఘీభావం ము

# అంబేద్కర్ స్ఫూర్తి గా విద్యార్థినిలు ఎదగాలి.,

## ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పద్మావతి.,

ఖమ్మం టౌన్ , ఏప్రిల్ 13 (జనంసాక్షి)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థిని లు ఎదగాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి .పద్మావతి పేర్కొన్నారు. బుధవారం కళాశాల లో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 131 జయంతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.త న జీవితంలో అంబేద్కర్ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఏ విధంగా రాణించారో గమనించి ,విద్యార్థులు తాము కూడా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్. హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గట్టి గుండె వెంకయ్య మాట్లాడుతూ స్త్రీల విద్య, ఓటు హక్కు ప్రసూతి సెలవులు, అంటరానితనం నిర్మూలన, రాజ్యాంగ రచన విషయాలలో అంబేద్కర్ కృషిని కొనియాడారు. జలియన్ వాలా బాగ్ మృతుల సంస్మరణార్థం కొద్దిసేపు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ రాకేష్, అధ్యాపకులు ఇందిరా ,నరసింహారావు, రాజు ,రామారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




జనంసాక్షి
14 Apr 2022 | Page 3
epaper.janamsakshi.org

# నేటి నుంచి డిగ్రీ తరగతులు

**కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే:** కాకతీయ విశ్వవిద్యాలయం అందిస్తున్న రెగ్యులర్ డిగ్రీ కోర్సుల్లో సోమవారం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని రిజిస్ట్రార్ ఆచార్య బి. వెంకట్రాం రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ విద్యార్థులకు తరగతులుంటాయని వివరించారు. కేయూ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఈ మేరకు సమయాత్తం కావాలని పేర్కొన్నారు.

ఆదివారం 24 ఏప్రిల్ 2022



## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

ఖమ్మం టౌన్ ,ఏప్రిల్23(జనంసాక్షి)
తలసేమియా వ్యాధి నిర్మూలనకై సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయబడింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డా. నారాయణ మూర్తి , డా. గిరి సింహా రావు తలసేమియా వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఈ వ్యాధికి చికిత్స లేదు కాబట్టి నివారణ ఒక్కటే మార్గమన్నారు . రక్త దాన ఆవశ్యకత గురించి తెలిపి, విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపకులు అనిత ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎమ్. మాధవి, హెల్త్ సెంటర్ కో ఆర్డినేటర్ పి. కృష్ణవేణి, మహిళా సాధికారత విభాగం కో ఆర్డినేటర్ డా. ఎస్. విద్యా ప్రమీల, పద్మావతి మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వెబ్ టెక్నాలజీపై ఉమెన్స్ కళాశాలలో శిక్షణ



ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో టిఎస్‌కెసిటిఎస్‌కె తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా వెబ్ టెక్నాలజీపై అశోక్ నాయక్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ ద్వారా వెబ్‌సైట్ డెవలప్‌మెంట్, హెచ్‌టిఎంఎల్, సిఎస్ఎస్, జావాస్క్రిప్ట్ నేర్చుకున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు కె. నర్సింహారావు, మెంటర్ సిహెచ్ కవిత, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ ఎస్. రాకేష్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో శిక్షణా తరగతులు

ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం నందు టిఎస్‌కెసి టిఎస్‌కె తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో అర్థమెటిక్ రీజనింగ్ పై రెండు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి ప్రారంభించి మాట్లాడారు. పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే ప్రతి ఒక్కరికీ అర్థమెటిక్ రీజనింగ్ తప్పనిసరని బ్యాంక్, ఎస్ఎస్‌సి, ఆర్ఆర్‌బికి సిద్ధమయ్యే వారికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌కె రిసోర్స్ పర్సన్ బి. భాస్కర్, టిఎస్‌కెసి కో ఆర్డినేటర్ కె. నర్సింహారావు, మెంటర్ సిహెచ్ కవిత, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పరీక్షల వేళ.. చల్లని నీడ

పరీక్షలు జరుగుతున్న వేళలో చెట్లనీడ విద్యార్థులకు ఉపశమనం ఇస్తోంది. ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలో పీజీ పరీక్షలు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం పది గంటలకంటే ముందే వచ్చిన విద్యార్థులు ఇలా ఆవరణలోని పెద్ద పెద్ద చెట్ల నీడలో సేదతీరుతూ చదువులో నిమగ్నమయ్యారు.

– ఈనాడు, ఖమ్మ



## డిగ్రీతోపాటు నైపుణ్యాల పెంపు

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 7: ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జ్యూట్ బ్యాగ్‌ల తయారీలో 15 రోజుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. రిటైర్డ్ ఆర్జేడీ దర్జన్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు చదువుతో పాటు ఆర్థిక స్వాతంత్రాన్ని పొందడానికి, జీవితంగా ఉన్నతంగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సమన్వయకర్త పోట్ల కృష్ణవేణి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అర్థమెటిక్ రీజనింగ్ పై ట్రైనింగ్ ప్రోగ్రాం

ఖమ్మం అర్బన్ , ఎప్రిల్24(జనంసాక్షి):ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం నందు టిఎస్‌కెసి..టిఎ యస్‌కె తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో " అర్థమెటిక్ రీజనింగ్ పై రెండు రోజుల పాటు జరిగే ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభమైనది.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జి .పద్మావతి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే ప్రతి ఒక్కరికి అర్థమెటిక్ రీజనింగ్ తప్పనిసరి అని. బ్యాంక్ ఎగ్జామ్స్ కి, ఎస్ ఎస్ సి ,ఆర్ ఆర్ బి, ప్రిపేర్ అయ్యేవారికి ఎంతో ఉపయోగకరమని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమలో .టిఎ యస్‌కె రిసోర్స్ పర్సన్. భాస్కర్ ,.టిఎ యస్‌కె కోఆర్డినేటర్ నరసింహారావు అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు

## 'నైపుణ్యాలతో మహిళల ఆర్థిక స్వావలంబన'



ధ్రువపత్రాల ప్రదానంలో ప్రసంగిస్తున్న డాక్టర్ దర్జన్, వేదికపై ప్రిన్సిపల్ పద్మావతి, కృష్ణవేణి తదితరులు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థినులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరచుకోవాలని విశ్రాంత వరంగల్ ఆర్‌జేడీ డాక్టర్ బి.దర్జన్ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జనపనార సంచుల తయారీలో 15 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు శనివారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ఎలక్ట్రికల్, ప్లంబింగ్, మోటార్ మెకానిజం మొదలైన నైపుణ్యాలను ఆర్జించటం వల్ల ఆర్థిక స్వావలంబన సాధించే అవకాశం ఉందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి అధ్యక్షత వహించగా పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయకర్త పోట్ల కృష్ణవేణి, అధ్యాపకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీతో పాటు నైపుణ్యత పెంపు

**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గోనె సంచుల తయారీలో 15 రోజుల పాటు శిక్షణనిచ్చి శనివారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ పొందిన విద్యార్థినులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయ కర్త పోట్ల కృష్ణవేణి, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం లక్ష్యాలను, ఉద్దేశాలను వివరించారు.విద్యార్థులు ఆర్థిక స్వాతంత్రన్ని పొందడానికి, జీవితంలో ఎదగడానికి సంఘం ఎల్లప్పుడు సహాయ సహకారాలను అందిస్తుందని సంఘం తరుపున ఆమె హామినిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ఆర్‌జెడి (రిటైర్డ్ ) కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, వి. దర్జన్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కళాశాలలో ఉన్న మూడేళ్ల కాలంలో వారి వారి ఆసక్తిని బట్టి నైపుణ్యాలను ఆర్జించడం ద్వారా భవిష్యత్తులో వారు ఎంచుకున్న రంగాలలో స్థిరపడేందుకు ఎంతో దోహదపడనుందని తెలిపారు. అభ్యసించు, ఆర్జించు అనే కలను సహకారం చేయవచ్చునని తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా ఎలక్ట్రికల్, ప్లంబింగ్, మోటార్ మెకానిజం తదితర రంగాలలో నైపుణ్యాల వల్ల ఆర్థిక స్వాలంభన సాధించవచ్చునని తెలిపారు. ఈనెల ఎనిమిదిన అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ప్రస్థావిస్తూ ఎవరి దైవమైన వారి నమ్మకమే కానీ అందరి ప్రత్యక్ష దైవం మాత్రం అమ్మ అని అమ్మ లేని బిడ్డలే ఉండరని కనుక ప్రతి ఒక్కరు అమ్మను పూజించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యను అభ్యసించి దేశ విదేశాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికై పాటుపడుతూ ప్రస్తుత విద్యార్థులకు కేరీర్‌లో గైడెన్స్ ఇవ్వడం, రిమోట్ మెంటారింగ్ ద్వారా వారిని ఇంటర్వ్యూలకు సన్నద్ధం చేయడం వంటి కార్యక్రమాలే కాక హస్తకళలు వంటి నైపుణ్యలలో కూడా శిక్షణ ఇప్పించడం కళాశాలకే గర్వకారణమన్నారు. కామర్స్ అధ్యాపకులు డా॥ రాజిరెడ్డి దేశంలో ఎంత మంది ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు కొరవడడం శోచనీయమన్నారు. కళాశాల విద్యా కమిషనరేట్ విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడానికి సర్టిఫికెట్ కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. మరోక పూర్వ విద్యార్థిని ఆంగ్ల ఉపన్యాసకులైన ఎన్. పద్మావతి వందన సమర్పణ చేశారు. అధ్యాపక బృందం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. వారి శిక్షణలో తయారు చేసిన గోనె సంచులను సంతోషంగా కొనుగోలు చేయడం కొసమెరుపు.

## కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టిసారించాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ :** సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థినులు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టిసారించి వారు ఎంచుకున్న రంగాలలో రాణించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి.పద్మావతి తెలిపారు. టిఎస్‌కెసి టాస్క్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా జరుగుతున్న మహీంద్రా ప్రైడ్ క్లాస్ రూము శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు అన్ని రంగాలలో రాణించడంతో పాటు ప్రతి ఒక్కరికీ సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్, లైఫ్ స్కిల్స్, గోల్ సెట్టింగ్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై అవగాహన పెంచుకుని తమ ప్రతిభను చాటాలన్నారు. ఈ శిక్షణలో సాఫ్ట్‌స్కిల్స్ ద్వారా ఎదుటి వారితో ప్రవర్తించే విధానాన్ని, ప్రవర్తన ఎలా ఉండాలి అనే అంశంపై పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్లాసెస్ ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులు ఎలా అధికమించవచ్చు, లైఫ్ స్కిల్స్ ద్వారా విద్యార్థులు పూర్తిగా అవగాహన పొందారని తెలిపారు. ఆరోగ్యం గురించి కూడా అవగాహన కల్పించారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగం




సాధించేలా విద్యార్థినులు శిక్షణ పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ అనిత, టిఎస్‌కెసి సమన్వయ కర్త కె. నర్సింహారావు, మెంటర్ సిహెచ్ కవిత, ఐక్యూ ఏసి సమన్వయ కర్త ఎస్. రాకేష్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు నైపుణ్యాల పెంపు

**దిశ ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జ్యూట్ బ్యాగ్ తయారీలో 15 రోజుల శిక్షణ ముగింపు శని వారం ఉదయం సర్టిఫికెట్ల ప్రదానోత్స వంతో ముగిసింది. పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయ కర్త పోట్ల కృష్ణవేణి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం లక్ష్యాలు, ఉద్దేశాలను వివరించారు. విద్యార్థులు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందడానికి, జీవితంలో ఎదగడానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలను అందిస్తుందని హామీ ఇ చ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ ఆర్జేడీ(రి టైర్డ్), కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, కళాశాల పూర్వ విద్యార్థి అయిన దర్జన్ మాట్లాడుతూ.. కళాశాలలో ఉన్న మూడు సంవత్సరాలలో వారివారి స్థాయిని బట్టి నైపుణ్యాలను ఆర్జించడం ద్వారా గాంధీ 'అభ్యసిస్తూ అర్జించు' అనే కలను సాకారం చేయవచ్చన్నారు. మహిళలు పురుషులతో



మాట్లాడుతున్న దర్జన్

సమానంగా ఎలక్ట్రికల్, మొదలైన నైపుణ్యాలను నేర్చుకోవ డంతో ఆర్థిక స్వావలంబన సాధించవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ సమావే శంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కళాశాలలో "పెంటగాన్ కంపెనీ "శిక్షణకు అర్హత పరీక్ష నిర్వహణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )**
పెంటగాన్ స్పేస్ అనే ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సంస్థ కర్ణాటకలోని బెంగళూరు కేంద్రంగా పనిచేస్తుంది. ఈ సంస్థ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థునులకు "అప్టిట్యూడ్ కంప్యూటర్ ప్రోగ్రామింగ్ "నందు అర్హత పరీక్షా నిర్వహించటం జరిగింది. అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు 4 నెలల పాటు సాఫ్ట్ వేర్ రంగం లో ఉచిత శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. అందులో ప్రతిభ కనపరిచిన



విద్యార్థినులు"పెంటగాన్ స్పేస్"కంపెనీ తో ఒప్పందం చేసుకున్న సుమారు 3500 సాఫ్ట్వేర్ సంస్థలలో ఏదో ఒక కంపెనీ లో ఉద్యోగాన్ని సాధిస్తారు. ఈ విధంగా కంపెనీల సామజిక బాధ్యత నిధుల సద్వినియోగం జరగాలన్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్ష మా కళాశాల లో నెరవేరటం తమకెంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి . పద్మావతి అన్నారు . ఈ కార్యక్రమం నిర్వహించిన కళాశాల అధ్యాపకులు కె. కవిత , వై. వెంకన్నలను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఐ. క్యూ ఏ.సి కో ఆర్డినేటర్ రాకేష్ ,వైస్ ప్రిన్సిపాల్ హదస్సా రాణి , బోటనీ అధ్యాపకులు పి. కృష్ణ వేణి, హిస్టరీ అధ్యాపకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.


సూర్య ఖమ్మం Sat, 04 June 2022
epaper.suryaa.com/c/68430750


---

## నేత్రపర్వం.. స్తంభోద్భవ దర్శనం

...మ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీనృసింహస్వామి ...తిని పురస్కరించుకొని ఆదివారం నగరంలోని శ్రీస్తంభాద్రి ...సింహ స్వామి దేవస్థానం(గుట్ట)పై స్వామివారి స్తంభోద్భవ ... నేత్రపర్వంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ...వారిని దర్శించుకొని మొక్కుకున్నారు. గుట్టపై వార్షిక ...త్సవాల్లో భాగంగా ఆదివారం అర్చకుల ఆధ్వర్యంలో ...ం నుంచి స్వామివారికి విశేష పూజలు జరిగాయి. ఈవో ... జగన్మోహన్‌రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


ఖమ్మం
• ఖమ్మం • పాలేరు


**నగరంలో సినిమాలు..**
కేపీఎస్, శ్రీనివాస, వినోద: సర్కారు వారి పాట
శ్రీసాయిరాం: ఆర్ఆర్ఆర్
తిరుమల: కేజీఎఫ్ ఛాప్టర్-2
నర్తకి: అశోకవనంలో అర్జున కల్యాణం
సుందర్‌మ్యాక్స్: డాన్

# అభ్యసిస్తూ.. నైపుణ్యాలు ఆర్జిస్తూ

**జనపనార సంచుల తయారీలో డిగ్రీ విద్యార్థినులు**

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే

విద్యార్థులు చదువుతో పాటు ఉపాధి అవకాశా లను అందిపుచ్చుకునే నైపుణ్యాలను మెరుగుపరచుకో వాలి. మహాత్మాగాంధీ కల 'అభ్యసించు..ఆర్జించు'ను సాకారం చేసే దిశగా ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ఉపాధి కోర్సులపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఇటీవల జన పనార సంచుల తయారీలో 20మంది డిగ్రీ విద్యార్థి నులకు పక్షం రోజుల శిక్షణ ఇచ్చారు. మరోవైపు పర్యావరణానికి మేలు చేసే కార్యక్రమాలు చేపడుతు న్నారు. తద్వారా బాలికలు సంచుల తయారీతో పాటు ప్లాస్టిక్ నిషేధంపై కూడా గ్రామాల్లో ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.


విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్న రిసోర్స్ పర్సన్

## స్వల్పకాలిక కోర్సులపై దృష్టి

ఎంతో మంది ఉన్నత విద్యావంతులు నైపుణ్యాల లేమితో కొలువులు సాధించలేక పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కళాశాల విద్యాశాఖ కమిషనరేట్ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచేందుకు స్వల్పకాలిక సర్టిఫికెట్ కోర్సులను అమలు చేస్తోంది. వీటి ద్వారా వారిలో నైపుణ్యాలను మెరుగుపరుస్తు న్నారు. ప్రస్తుతం విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్‌నివ్వటం, రిమోట్ ద్వారా ఇంటర్వ్యూలకు సన్నద్ధం చేయటం వంటి కార్యక్రమాలే కాకుండా హస్త కళల వంటి వాటిలోనూ శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం ఎలక్ట్రికల్, ఫంటింగ్, మోటారు మెకా నిజం తదితర కోర్సులను కొనసాగిస్తున్నారు. తద్వారా వారి జీవితానికి ఒక భరోసా ఏర్పడి ఎదిగే అవకాశం ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.పద్మావతి, కార్యక్రమ సమన్వ యకర్త పోట్ల కృష్ణవేణి తెలిపారు. అళ్ల కృష్ణవేణి, గోళ్లముడి ధనలక్ష్మి రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు.

మా అమ్మ ప్రైవేటు స్కూల్ టీచర్. దీంతో పాటు ఇంటి వద్దగర టైలరింగ్ చేస్తూ నన్ను, తమ్ముడిని పోషిస్తున్నారు. ఇప్పుడు నేను చదువుకున్నా ఉద్యోగం గ్యారంటీ లేదు. జూట్ బ్యాగుల తయారీ ద్వారా స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంటుంది. నేను నేర్చుకున్నది చుట్టు పక్కల వారికి కూడా నేర్పిస్తాను. జూట్ సంచులను వాడి పర్యావర ణాన్ని రక్షించాలని ప్రచారం చేస్తాను.



**-కె.రేవతి, బీఎస్సీ(ఎంపీసీ) ద్వితీయ సంవత్సరం**

ఉద్యోగం వచ్చి జీవితంలో స్థిరపడే వరకు ఇలాంటి స్వయం ఉపాధి పనుల ద్వారా కొంత ఆర్థికంగా నిలదొక్కు కునే అవకాశం ఉంటుంది. ప్లాస్టిక్ నిషేధం గురించి గ్రామీణులకు అవ గాహన కల్పిస్తా. నేర్చుకున్న విద్య ద్వారా చిన్న వ్యాపారం ప్రారంభించి నాతో పాటు నలుగురికి ఉపాధి కల్పించాలని భావిస్తున్నారు.



**-ఎన్.బేబి, బీఎస్సీ(బీజెడ్‌సీ) ద్వితీయ**

నాగరాజు పాల్గొన్నారు.

**యోగా కోర్సు ప్రారంభం:** ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థినులు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి.పద్మావతి అన్నారు. యోగా- ఆరోగ్యం- వ్యక్తిత్వ వికాసంపై వారం రోజులు నిర్వహించే సర్టిఫికెట్ కోర్సును మంగళవారం ఆమె కళాశాలలో ప్రారంభించి మాట్లాడారు. రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ రాకేశ్, అధ్యాపకులు ఇందిర, విద్యా ప్రవీణ, పద్మారాణి, రామారావు, రాజిరెడ్డి, కోటేశ్వరరావు, రామ్‌కుమార్, మాధవి పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**-నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి**



ప్రజాపక్షం/ ఖమ్మం సిటీ : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి తెలిపారు. కోవిడ్19 మహమ్మారి సృష్టించిన భయాందోళనతో విద్యా సంస్థలు ఏడాదిన్నర కాలంగా ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహిస్తూ పరీక్షలు మాత్రమే ఆఫ్ లైన్‌లో జరుపుతుండడం వల్ల విద్యార్థుల్లో కొంత నిరాశ, నిస్పృహల మధ్య బతుకుతున్నారనడంలో అతిశయోక్తి లేదు. అటువంటి పరిస్థితుల నుంచి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం కోసం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఎంతో కృషి చేసిందన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడా పోటీలు, సాహిత్య, సాంస్కృతిక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పద్మావతి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు గత రెండేళ్లుగా సాధించిన విజయాలను, ఉన్నత విద్యలో పొందిన ర్యాంకులపై కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్, కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ జేడి రాజేంద్రసింగ్, ఎకడమిక్ సెల్ ఏజీవో డి. తిరు వెంగళాచారి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# వర్తమానం మనచేతుల్లోనే ఉంది

- **పరీక్షలపైనే దృష్టి.. ఫలితాల మీద కాదు**
- **ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్**




మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం ఖానాపురంహవేలి, జూన్ 6: పోటీ పరీక్షలు రాసేటప్పుడు అభ్యర్థులు వర్తమానంలో ఉండాలని, పరీక్షలమీదే దృష్టి ఉంచాలి తప్ప ఫలితాలమీద ఉండకూడదని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. సోమవారం పుస్తక మహోత్సవంలో భాగంగా జాతశ్రీ వేదికపై నగరంలోని ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన 'పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం ఎలా?' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిధులుగా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్, కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ట్రైనీ ఐపీఎస్‌లు రష్మీ, సంకేత్ హాజరై పోటీపరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు రాసేటప్పుడు చాలామందికి భయాలు, సందేహాలు కలుగుతుంటాయని, వాటిని అధికమించి ఇప్పుడు మనం ఎలా పరీక్షలకు తయారవుతున్నామో అదే విజయానికి కీలకమౌతుందని అన్నారు. మాదిరి ప్రశ్నపత్రాలను, మోడల్ పరీక్షలను విరివిగా రాయాలని సూచించారు. ప్రతి రోజు 5గంటల సమయం కేటాయించి నిబద్ధతతో చదివితే లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ జ్ఞానమే బలమని దానితోనే నేను ఈ రోజు మీతో మాట్లాడుతున్నానన్నారు. ట్రైనీ ఐపీఎస్‌లు రష్మీ, సంకేత్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్‌సురభి మాట్లాడుతూ పరీక్షలకు పట్టుదల, నిబద్ధత ఉండాలని ఇష్టపూర్వకంగా, అంకితభావంతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యఅతిథులను బుక్‌ఫేర్ నిర్వాహకులు సన్మానించారు. పోలీస్ కమిషనర్ కుటుంబ సభ్యులతో కలిసి బుక్ స్టాల్స్‌ను సందర్శించి పలు పుస్తకాలను కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అట్లూరి వెంకటరమణ, సీతారామ్, ప్రసేన్, మువ్వాశ్రీనివాసరావు, ఐవీ రమణారావు, రవిమారుత్, కోయ చంద్రమోహన్ పాల్గొన్నారు.



కుటుంబ సమేతంగా పుస్తకాలను పరిశీలిస్తున్న సీపీ వారియర్



హాజరైన విద్యార్థులు

### అలరించిన కవి సమ్మేళనం

సోమవారం పుస్తకమహోత్సవంలో తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. పోతగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.